@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం, 25 నవంబర్ 2023 | పేజీలు: 04





# కేసీఆర్ ప్రభుత్వానికి కాలం చెల్లింది

## కాంగ్రెస్ పాలనతోనే ప్రజల ఆకాంక్షలు సాకారం

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

## పాలకుర్తి విజయభేరి సభలో ప్రియాంక గాంధీ..






తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 24: సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి కాలం చెల్లిపోయిందని ఎక్స్‌పైరీ డేట్, తెలంగాణలో మార్పు కోసం కాంగ్రెస్ రావాలని అందుకు భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ఎన్నికల విజయభేరి సభలో ఆమె ప్రసంగించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను, మిగతా 2లో..



## కామారెడ్డిపైనే ప్రధాన దృష్టి

- ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్, బీజేపీలు..
- నేడు ప్రధాని మోడీ..రేపు రాహుల్ రాక..

2



## కుటుంబ పాలనకు చరమగీతం

- బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం
- మేడ్చెల్ ప్రచారంలో మంత్రి రాజ్‌నాథ్ సింగ్

వివరాలు 02లో..



కొల్హాపూర్‌లో దూసుకెళ్తున్న

## 'బర్రెలక్క'

- వినూత్న ప్రచారం.. మేనిఫెస్టో విడుదల
- ప్రజల గొంతుకగా సమస్యలపై నిలదీస్తానని హామీ..
- పోటీ నుంచి విరమించుకోవాలని ఒత్తిళ్లు చేస్తున్నారని ఆరోపణ

2

## కాంగ్రెస్ పార్టీవి ఝూటా మాటలు

- కాంగ్రెస్ గెలిస్తే పేకాట క్లబ్బులు, పబ్‌లకు కొదవ ఉండదు
- మంచిర్యాల బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



నేటి ఫోకస్ న్యూస్, మంచిర్యాల-నవంబర్24: కాంగ్రెసోళ్లు కొత్త పద్ధతి మొదలు పెట్టారని, నన్ను గెలిపించండి.. నేను బీఆర్ఎస్‌లో జాయిన్ అవుతా అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు అంటున్నారట. అదంతా అవాస్తవం, ఝూటా ముచ్చట అని ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, దివాకర్ రావుకు మద్దతుగా ప్రసంగించారు. మీ దగ్గర కాంగ్రెసాయన గెలిస్తే మీకు వాడకట్టుకో పేకాట కబ్ల్. మంచిర్యాల నిండా పేకాట క్లబ్బులు.. ఇక క్లబ్బులకు కొదవ ఉండదు. ఇండ్లు అమ్ముకోవాలి పేకాటలో పెట్టాలి. మిగతా 2లో..

## ఫిరాయింపుదారులకు ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి

- 12 మందిని మళ్లీ అసెంబ్లీ గేటు కూడా తాకనీయొద్దు
- సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన నల్గొండ..
- రజాకార్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించారు
- నకిరేకల్ కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్ రెడ్డి



నేటి ఫోకస్ న్యూస్, నకిరేకల్-నవంబర్27: పార్టీ ఫిరాయించిన 12 మందిని మళ్లీ అసెంబ్లీ గేటు కూడా తాకనీయొద్దని.. ఈ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. నల్గొండలోని నకిరేకల్ నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ఆయన పాల్గొన్నారు. సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది నల్గొండ గడ్డ అనీ.. రజాకార్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించింది నల్గొండ వీరులని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ కోసం మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

నేటి ఫోకస్ న్యూస్
శనివారం, 25 నవంబర్, 2023

## ఫిరాయింపుదారులకు ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి..

(మొదటి పేజీ తరువాయి..)

కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి మంత్రి పదవినే వదులుకున్నారని గుర్తు చేశారు. అయితే కొందరు మాత్రం కాంగ్రెస్? నుంచి గెలిచి దొరల గడీ వద్ద కాపలా కాస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఫిరాయించిన 12 మందిని మళ్లీ అసెంబ్లీ గేటు కూడా తాకనీయొద్దని కోరారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్? కార్యకర్తలను మోసం చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గం?లో జరిగిన కాంగ్రెస్? విజయ భేరీ సభలో ఆయన పాల్గొని.. ప్రసంగించారు. ఇసుక మీద ఎవరైనా పిల్లర్లు, ప్రాజెక్టులు నిర్మిస్తారా అంటూ రేవంత్?రెడ్డి ప్రశ్నించారు. లక్షన్నర కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కుంగుతుందా అంటూ బీఆర్?ఎస్? ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నల్గొండకు నీరు ఇచ్చే ఎస్?ఎల్?బీసీ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. అలాగే 10 కిలోమీటర్ల టన్నెల్? పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదన్నారు. కేసీఆర్? తన ఫాంహౌజ్? చుట్టూ రిజర్వాయర్లు కట్టుకుని.. నల్గొండకు మాత్రం నీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 60 ఏళ్లలో కాంగ్రెస్? సీఎంలు రూ.69 వేల కోట్లు మాత్రమే అప్పులు చేస్తే.. కేసీఆర్? మాత్రం 9 ఏళ్లలోనే రూ.6 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో ఎక్కడా బీఆర్?ఎస్? జెండా ఎగరొద్దన్నారు. ఎలక్షన్లు, సెలక్షన్లు, కలెక్షన్లు అనే విధానంతో కేసీఆర్? ముందుకెళుతున్నారని.. కానీ కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి మాత్రం తెలంగాణ వచ్చే వరకు మంత్రి పదవి తీసుకోలేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్?రెడ్డి దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో మీరు ఇవ్వబోయే తీర్పు వందేళ్లు వరకు చరిత్రలో నిలిచిపోవాలని కోరారు. కోమటిరెడ్డి వెంకట్?రెడ్డికి, కాంగ్రెస్?కు పేరొస్తుందనే ఎస్?ఎల్బీసీని కేసీఆర్? పక్కన పెట్టారని విమర్శించారు. ఎవడు దొంగ.. ఎవడు గజదొంగో తెలంగాణ ప్రజలు ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ తెచ్చుకున్నామని.. నీళ్లేమో జగన్, నిధులు మెగా కృష్ణారెడ్డి, కేసీఆర్? తీసుకెళ్లారని రేవంత్?రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నియామకాలు అనేవి కేసీఆర్? కుటుంబానికే పరిమితమ య్యాయని విమర్శించారు. మనవడిని మంత్రిని చేసేందుకు కేసీఆర్? మూడోసారి అవ్వాలని అంటున్నారని ధ్వజమెత్తారు. పేదోడికి ప్రగతిభవన్ లోకి ప్రవేశం లేదు.. నాడు గద్దరన్నను కూడా లోపలి రానీకుండా ఎర్రటి ఎండలో బయట నిలబెట్టారని ఆరోపించారు. ఆంధ్రా కాంట్రాక్టర్లకు లోపల అతిథి మర్యాదలు.. మనం మాత్రం ఎండలో మగ్గిపోవాలా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్? బక్కోడు కాదు.. లక్ష కోట్లు దిగమింగిన బకాసురుడు అని దుయ్యబట్టారు. ఇక్కడ కేసీఆర్‌కు సీసాలో సారా పోసేవారు.. నేడు మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్నారని ధ్వజమెత్తారు.

## కాంగ్రెస్ పార్టీవి ఝూటా మాటలు

(మొదటి పేజీ తరువాయి..)

చాలా ప్రమాదం సుమా.. దెబ్బతింటరు. జాగ్రత్తగా ఆలోచించి ఓటేయాలి. ఇక కాంగ్రెస్ నాయకులు కొత్త పద్ధతి మొదలుపెట్టారు. నన్ను గెలిపించండి నేను బీఆర్ఎస్‌లో జాయిన్ అవుతా అని అంటున్నరట. ఇక్కడ ఉన్నాయన కూడా అట్లనే చెప్తున్నడట.. నాకు వార్త వచ్చింది. అదేం లేదు. అదంతా అబద్ధం, ఝూటా ముచ్చట. ఏదన్న లంగతనం చేసి గెలవాలనే బద్మాష్‌గిరి తప్ప అది వాస్తవం కాదు. మేం పదేండ్లు కష్టపడి అన్ని రంగాల్లో నంబర్‌వన్‌లో ఉన్నాం. ఎల్లమ్మ కూడబెడితే మల్లమ్మ మాయం చేసిందనట్టు ఈ పదేండ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతది. దివాకర్ రావు గెలిస్తే మంచి లాభం జరుగుతది. దివాకర్ రావు నన్ను ఎప్పుడూ వ్యక్తిగత పనులు అడగలేదు. పొలాలకు నీళ్లు రావాలి. లిఫ్టులు కావాలని అడిగారు. గోదావరిపై కరకట్ట కట్టి మంచిర్యాలకు చుక్క వరద నీరు రాకుండా చేసే బాధ్యత నాది. ఆ పని కూడా చేస్తాం. అవసరమైతే ఈ ఎండాకాలంలో మొదలుపెట్టి శరవేగంగా పూర్తి చేయిస్తాం. దివాకర్ రావును గెలిపిస్తే మంచి జరుగుతది అని కేసీఆర్ తెలిపారు.

## కామారెడ్డిపైనే ప్రధాన దృష్టి

నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి-నవంబర్24:

అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడడంతో ప్రచారం జోరందుకుంది. ప్రధానంగా కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలో దీనిని తట్టుకునేందుకు బిజెపి, బిఆర్ఎస్‌లు కూడా కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ వారం రోజుల ప్రచారం మరింత కీలకం కానుంది. దీంతో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. సిఎం కెసిఆర్ పోటీ చేస్తుండడంతో కామారెడ్డికి ప్రాధన్యం పెరిగింది. ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలో ఈ వారంలోనే ఇద్దరు అగ్రనేతలు వస్తున్నారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తమ పార్టీల అభ్యర్థుల ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. కామారెడ్డిలో గెలుపును బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ప్రతిష్టాత్మంగా తీసుకున్నాయి. ఇక్కడ కేసీఆర్, రేవంత్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఏ పార్టీ గెలుస్తుందన్న దానిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి ఉంది. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పోటాపోటీగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నా యి. ఈ నెల 25న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కామారెడ్డికి వస్తున్నారు. బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డికి మద్దతుగా జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించే ఎన్నికల సభలో ఆయన పాల్గొంటారు. ఇందుకోసం బిజెపి భారీగా ఏర్పాట్లు చేసింది. 26న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సైతం కామారెడ్డికి రానున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించే ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొంటారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు, మండల కేంద్రాల్లో నిర్వహించిన మీటింగ్స్, రోడ్డు షోల్లో కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి కూడా భిక్కనూరు, రాజంపేట మండలాల్లో కార్నర్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు. ప్రచారం చివరి రోజు ఈనెల 28న జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రోడ్?షోలు నిర్వహించనున్నట్లు ఆయా పార్టీల ప్రతినిధులు తెలిపారు. బీఆర్ఎస్ తరఫున ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్‌తరఫున రేవంత్ రెడ్డి, బీజేపీ తరఫున ఆ పార్టీ ముఖ్య నేతలు రోడ్‌షోకు రానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థుల తరఫున ఆ పార్టీల ముఖ్యనేతలు రోడ్‌షోలు, కార్నర్‌మీటింగ్స్‌లకు హాజరుకానున్నారు. ఈ వారంలో జుక్కల్‌నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో ఉంటుందని ఆ పార్టీ నేతలు తెలిపారు. బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి జుక్కల్ నియోజకవరానికి ఈటెల రాజేందర్ రానున్నారు. మొత్తంగా ఇక్కడ కేసిఆర్,రేవంత్ రెడ్డిలు పోటపడడంతో ఎన్నిక రసవత్తరంగా మారింది.

## కుటుంబ పాలనకు చరమగీతం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్27:

ఈసారి తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేసి బీజేపీ ప్రభుత్వాన్ని నెలకొల్పుతామని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. 10 సంవత్సరాల నుంచి తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. 27 సంవత్సరాలుగా గుజరాత్ ను దేశంలోనే ఒక మాడల్ గా అభివృద్ధి చేశామని, ఇక్కడ ఎందుకు అభివృద్ధి చెందలేదని కేసీఆర్ ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకు పోయిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పనిచేస్తుందని చెప్పారు. కీసర మండలం రాంపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బాగంగా బీజేపీ పార్టీ తలపెట్టిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా రాజ్ నాథ్ సింగ్ హాజరయ్యారు. ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు హాజరయ్యారు. ఈ సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి నుండి, మోదీ వరకు బీజేపీ ప్రభుత్వాలు నాయకులపై ఏ ఒక్క అవినీతి మచ్చ లేదని అన్నారు. కుటుంబానికి ఒక్క ఉద్యోగం ఇస్తానని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తామని మోసం చేసి పేపర్ లీకేజీలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కేసీఆర్ ప్రభుత్వానికి కాలం చెల్లింది









(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల హామీలను విస్మరించిందని, కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఒకవైపు తెలంగాణ కోసం త్యాగాలు చేసిన యువత కోసం పోరాడుతున్న కాంగ్రెస్, ఇంకోవైపు తెలంగాణను పదేళ్లుగా దోచుకున్న బీఆరెస్ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర పురోగతికి, అమరుల ఆకాంక్షల సాధనకు ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్‌కు వేయాలన్నారు. త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులు, దళిత, గిరిజనుల జీవితాలు మరింత దుర్భరంగా మారయన్నారు.

### జాబ్ క్యాలెండర్‌తో ఉద్యోగాలు..

కష్టపడి ఉద్యోగాల కోసం సిద్ధమైతే పేపర్ల లీకేజీలతో నిరుద్యోగ యువత బతుకులు ఆగమైపోగా, నిరుద్యోగులు ఆత్మహత్యల పాలవుతున్నారన్నారు. దేశంలోనే తెలంగాణ నిరుద్యోగంలో నెంబర్ వన్‌గా తయారైందన్నారు. పరీక్ష పేపర్ లీకేజీతో యువతి ఆత్మహత్య చేసుకుంటే దానిని అపహాస్యం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం యువత భవితను చీకట్లో నెట్టిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ మేరకు యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లలో కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలిచ్చిందన్నారు. తెలంగాణలో ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలో ప్రభుత్వమే భూదందాలు, కబ్జాలకు పాల్పడిందని, ప్రజల భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటుకాగా, మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయన్నారు. మహిళల సమస్యలపై నాకు అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కర్ణాటక మాదిరిగా ఆరు గ్యాంటరీల అమలుతో నెలకు మహిళలకు 2500ఆర్థిక సహాయం, 500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణ వసతి కల్పిస్తామన్నారు. తెలంగాణలో యువత, నారీశక్తిని చూస్తే నాకు గర్వంగా ఉందన్నారు. పాలకుర్తిలో ఒక కుటుంబం ప్రజల కోసం పనిచేస్తే మరో కుటుంబం ప్రజల భూములు లాక్కుందన్నారు. రైతులకు మద్దతు ధర కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకునేందుకు రెండు లక్షల రుణమాఫీతో పాటు ఏటా 15వేల ఆర్థిక సహాయం రైతులకు అందిస్తామన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు 12వేల ఆర్థిక సహాయం ఇస్తామన్నారు. వరి మద్దతు ధరకు క్వింటాల్‌కు 500బోనస్‌గా ఇస్తామన్నారు. తెలంగాణ ప్రజల కోసం ఇప్పటికే ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టో ద్వారా కాంగ్రెస్ అనేక హామీలను ప్రకటించి భరోసా కల్పించిందన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలవి కుమ్మక్కు రాజకీయాలు

- కాంగ్రెస్ నేతలపై ఐటి, ఇడి దాడులకు కుట్ర
- రాజకీయ క్రీడగా మారిని రాజ్యాంగ సంస్థలు
- తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్24:

బీజేపీ- బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ, ఈడీ దాడులు చేయిస్తున్నాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యున్నత ప్రభుత్వ సంస్థలు, రాజ్యాంగ బద్ధ వ్యవస్థలను కూడా మోడీ, కేసీఆర్ రాజకీయ క్రీడలో పావులుగా మార్చేశారని విమర్శించారు. ఆ రెండు పార్టీలలో చేరిన వాళ్లు పవిత్రులు...ప్రతిపక్షంలో ప్రజల తరఫున కొట్లాడే వాళ్లు ద్రోహులా అని ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ ప్రజలకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో ప్రతిపక్షమే ఉండకూడదని... ప్రశ్నించే గొంతులే మిగలకూడదన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇది బీజేపీ - బీఆర్ఎస్ మధ్య కుదిరిన కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ అని అన్నారు. కేవలం కాంగ్రెస్ నాయకులే టార్గెట్ గా ఈడీ, ఐటీ దాడులు ఎందుకు జరుగుతున్నాయని నిలదీశారు. వీటి వెనుక ఉన్న అదృశ్య హస్తాలు ఎవరివి అని అన్?రు. కాంగ్రెస్ నేతలను వేధించాలన్న ఆదేశాలు ఈడీ, ఐటీ సంస్థలకు ఎక్కడ నుంచి అందుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్లలో మోడీ - షా ఆదేశాలు లేకుండా ఈడీ, ఐటీ సంస్థల్లో చీమ చిటుక్కుమన్నది లేదన్నారు. కాంగ్రెస్ నేతల ఇళ్లపై జరుగుతోన్న దాడుల వెనుక ఎవరున్నారో తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ గెలుపు అవకాశాలు పెరుగుతున్న కొద్దీ ఈడీ, ఐటీ దాడులూ పెరుగుతున్నాయన్నారు. అమిత్ షా - కేసీఆర్ కలిసి ప్రణాళిక రచించడం.. పీయూష్ గోయల్, కేటీఆర్ కలిసి దానిని అమలు చేయడం... ఇదే కదా జరుగుతున్నది అంటూ మండిపడ్డారు. ప్రతి రోజు సూర్యుడు అస్తమించగానే... వీళ్ల కుట్రలకు పథక రచన జరుగుతోందన్నారు. కేసీఆర్‌కు వందల కోట్ల విరాళాలు ఇచ్చిన వ్యక్తుల జోలికి ఆ సంస్థలు వెళ్లవన్నారు. కాళేశ్వరం కుంగి అవినీతి బట్టబయలైతే ఆ సంస్థలు కేసీఆర్‌ను ప్రశ్నించవని.. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి, కేఎల్ఆర్, తుమ్మల ఇళ్లపై తాజాగా వివేక్ వెంకట స్వామి ఇళ్లు, కార్యాలయాలపై మాత్రం విరుచుకుపడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కనిపించని పన్ను ఎగవేతలు... కాంగ్రెస్ పార్టీలో చేరగానే కనిపిస్తున్నాయా అంటూ విరుచుకుపడ్డారు. పోటీ చేసే అభ్యర్థుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై కూడా ఉందన్నారు. 'నేను బీజేపీ ? బీఆర్ఎస్ పార్టీలను హెచ్చరిస్తున్నా. మీ పతనం మొదలైంది. మీ క్షుద్ర రాజకీయాలకు కాలం చెల్లింది. మీ కవ్వింపు చర్యలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో మరింత కసిని పెంచాయి. వివేక్ వెంకట స్వామి కుటుంబంపై దాడి కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడిగా భావిస్తాం. వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, మరెన్ని దాడులు చేసినా రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఆపలేరని స్పష్టం చేస్తూ రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యే ఝలక్

### కాంగ్రెస్‌లో చేరిన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్27: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్ ను మొదట ఆయనకే ఖరారు చేశారు. కానీ చివరి క్షణంలో విజయుడు అనే నేతకు బీఫాం ఇచ్చారు. దాంతో అబ్రహాం అసంతృప్తికి గురయ్యారు. ఇప్పుడు టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి అధికార బీఆర్ఎస్‌కు షాకిచ్చారు. ఇటీవలే పార్టీలో చేరి ఎమ్మెల్సీగా ఎంపికైన చల్ల వెంకట్రామిరెడ్డి ఆలంపూర్ లో అబ్రహాంకు టిక్కెట్ వద్దని పట్టుబట్టారు. తన ఆధిపత్యాన్ని చాటేందుకు డాక్టర్ అబ్రహంకు బి ఫామ్ దక్కకుండా చేయడమే కాకుండా.. ఆయన వ్యక్తిగత సహాయకునిగా ఉండే విజయుడికి టికెట్ దక్కించుకున్నారు. దీంతో అబ్రహం తీవ్ర నిరాశకు గురయ్యారు. నామినేషన్‌కు ఒకరోజు ముందు విజయుడికి టికెట్ ప్రకటించడంతో అప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం చేసిన అబ్రహం నిరాశకు గురయ్యారు. మౌనంగా ఉండడం తప్ప రాజకీయంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నాను అంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు. అప్పటినుండి మౌనంగా ఉన్న అబ్రహం ఇటీవల అలంపూర్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వెళ్ళలేదు. రిజర్వు నియోజకవర్గంలో పెత్తందార్ల ఆధిపత్యం ఏమిటి అని అధిష్టానానికి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోవడంతో ఆయన తన అనుచరులతో వరుసగా సమాజంలో చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అబ్రహంకు కాకుంటే టికెట్టు తన కుమారునికి ఇవ్వాలని కోరిన కేంద్రంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మంద జగన్నాథం డిమాండ్‌ను కూడా అధిష్టానం పరిగణలోకి తీసుకోలేదు. మంద జగన్నాథం కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. చల్లా వెంకట్రామిరెడ్డి తీరు , అధిష్టానం నిర్ణయంతో విసుగు ఎత్తిన పలువురు ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం డాక్టర్ అబ్రహం సైతం మాజీ ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, కొత్తకోట ప్రకాష్ రెడ్డి తదితరులతో కలిసి హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అలంపూర్ నియోజకవర్గ అధికార బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్లయింది. ఇప్పటికే నలుగురు జడ్పీటీసీలు సహా మెజార్టీ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరిపోయినట్లయింది.

## కొల్లాపూర్‌లో దూసుకెళ్తున్న బర్రెలక్క

- వినూత్న ప్రచారంతో పాటు.. మేనిఫెస్టో విడుదల
- ప్రజల గొంతుకగా సమస్యలపై నిలదీస్తానని హామీ..
- పోటీ నుంచి విరమించుకునేలా ఒత్తిళ్లు చేస్తున్నారని ఆరోపణ

నేటి ఫోకస్ న్యూస్, నాగర్‌కర్నూలు-నవంబర్24:

తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన బర్రెలక్క అలియాస్ శిరీష తన మేనిఫెస్టోతో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా నిలబడు తున్నందున సొంతంగా మేనిఫెస్టోను విడుదల చేసింది. ఆ మేనిఫెస్టోలో నిరుద్యోగుల అంశాలకు సంబంధించి కీలక హామలు ఇచ్చారు. శిరీష మ్యానిఫెస్టోలోని ప్రధాన అంశాలు ఇలావున్నాయి. నిరుద్యోగం అంశంపై అసెంబ్లీలో ప్రశ్నలు అడుగుతానని అన్నారు. డిగ్రీలు చదివినా ప్రభుత్వ ఉద్యోగం రావడం లేదని.. అందుకే దృష్టి సారిస్తోందంటూ అప్పట్లో ఫేమస్ అయిన శిరీష అలియాస్ బర్రెలక్క వీడియో తీసింది. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన శిరీష తన వీడియోతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఇలా చేస్తోందని అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడంతో శిరీషకు నిరుద్యోగుల నుంచి భారీ మద్దతు లభించింది. అప్పటి నుంచి శిరీషకు బర్రెలక్క అనే పేరు వచ్చింది. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగుల తరఫున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో పాటు ఎన్నికల ప్రచారంలో కూడా చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయనకు ప్రజలు, యువత నుంచి మద్దతు కూడా లభిస్తోంది. కొల్లాపూర్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శిరీష (బారెలక్క), ఆమె తమ్ముడిపై కొందరు దుండగులు దాడి చేశారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క తన మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తుండగా తమ్ముడిపై దుండగులు దాడి చేశారు. ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని

బర్రెలక్క ఏడుస్తూ చెప్పింది. ప్రజల మద్దతు పెరిగే కొద్దీ ఓట్లు చీలిపోతాయని ప్రత్యర్థులు ఇలాంటి దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. తమ్ముడిపై దాడి చేసి గాయపర్చడం దుర్మార్గమని వాపోయాడు. నిరుద్యోగులకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువకులు, నిరుద్యోగుల తరఫున స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తనకు, తన కుటుంబానికి ఆపదలో ఉన్నందున పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. దాడి ఘటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని బర్రెలక్క తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా వెనక్కి తగ్గేది లేదన్నారు. నిరుద్యోగ యువత కోసం పోరాడతానని కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి శిరీష అలియాస్ బర్రెలక్క అన్నారు. మరోవైపు బరేలక్కా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఆమెకు ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది.

ఇదిలావుంటే కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శరీష సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. తనను విత్‌డ్రా చేసుకోవాలంటూ పెద్ద పార్టీల వాళ్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. పోటీ నుంచి తప్పుకుంటే ఇంటి స్థలం.. ఇల్లు కట్టిస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఇలా చాలా మంది తనపై ఒత్తిడి తెస్తున్నారని వాపోయింది. నామినేషన్ వేసేదాకా తనను ఎవరు పట్టించుకోలేదని.. ఇప్పుడు మాత్రం తనకు వస్తున్న ఆదరణను చూసి ప్రలోభాలకు గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. అన్యాయంగా మా భూమిని కొందరు ఆక్రమించుకున్నారని.. ఎన్నికలయ్యాక వారి పేర్లు బయటపెడతానని హెచ్చరించారు. ఎమ్మెల్యే దగ్గర ఉండేవాళ్లకే దళిత బంధు ఇస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ తాను ఓడిపోయాక దళిత బంధు ఇస్తారేమో చూడాలన్నారు.

'నాకు ఇంత మద్దతు వస్తుందని పెద్ద పార్టీలు ఊహించలేదు. మా తమ్ముడిపై దాడి చేసింది అధికార పార్టీ వాళ్లే. ఇంత జరిగినా పోలీసులు మాత్రం మాకు ఎలాంటి భద్రత కల్పించట్లేదు. పెద్ద కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశాం. అయినా భద్రత కల్పించట్లేదు. సోషల్ మీడియాలో చిన్న వీడియో పెట్టినందుకే నాపై కేసు పెట్టారు. కొల్లాపూర్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. మొదటి నుంచి తనది ప్రశ్నించే గొంతుక. అందుకే కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాను. తెలంగాణెళి కాకుండా అన్ని రాష్ట్రాల నుంచి మద్దతు ఇస్తున్నారు. స్వచ్ఛందంగా వచ్చి నా కోసం ప్రచారం చేస్తున్నారు. ఇంత సపోర్టు దొరకడం చాలా సంతోషంగా ఉందని బర్రెలక్క ఆనందం వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే తనకు 2?2 భద్రత కల్పించాలంటూ బర్రెలక్క హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

# వనపర్తి పోరు రసవత్తరం

- మంత్రి నిరంజన్ రెడ్డి ఎదురీత..
- గట్టి పోటీని ఇస్తున్న కాంగ్రెస్, బిజెపిలు
- కెసిఆర్ ఛరిష్మా, అభివృద్ధి గెలిపిస్తుందన్న నిరంజన్

నేటి ఫోకస్ న్యూస్, వనపర్తి-నవంబర్24:



ఈ ఎన్నికల్లో వనపర్తిలో రసవత్తర పోరు జరిగే అవకాశం కనిపిస్తోంది. మంత్రి నిరంజన్ రెడ్డికి గతంలో ఉన్న సానుకూలత అంతగా లేదు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత అయనపైనా కనిపిస్తోంది. టిడిపికి చెందిన సీనియర్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డిని బిఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా కొంత పరిస్థితి మెరుగు పర్చుకోవాలని చూశారు. అయితే పరిస్థితిలో మార్పు కానరావడం లేదు. కాంగ్రెస్ గట్టి పోటీని ఇస్తోంది. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పెద్దమందడి మాజీ ఎంపీపీ మేఘారెడ్డి, బీజేపీ తరఫున ఎన్ఆర్ఐ అనుజ్ఞరెడ్డి బరిలో నిలిచారు. నిజానికి మాజీమంత్రి చిన్నారెడ్డిని తొలుత కాంగ్రెస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే మంత్రి ఓడించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ చివరి నిముషంలో చిన్నారెడ్డిని తప్పించింది. వ్యతిరేకత తీవ్రం కావడంతో పదేండ్ల పాలనలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని నిరంజన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అయితే, పార్టీలో గ్రూపులు, అసంతృప్తుల భయం ఆయనను వెంటాడుతోంది. మరోవైపు కాంగ్రెస్ హవా, ఆరు గ్యారంటీలతో పాటు మాజీ మంత్రి చిన్నారెడ్డి మద్దతుతో తాను విజయం సాధించడం ఖాయమని మేఘారెడ్డి ధీమాతో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి ఆఖరి నిమిషంలో కాంగ్రెస్‌లో చేరి టికెట్ సంపాదించిన మేఘారెడ్డికి...టికెట్ రాలేదని అసంతృప్తితో ఉన్న చిన్నారెడ్డి సహకరించకపోతే గెలుపు తీరం చేరడం కష్టమేనని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థి అనుజ్ఞరెడ్డి మోదీ ఛరిష్మా గెలిపిస్తుందన్న నమ్మకంతో ముందుకెళ్తున్నారు. సీఎం కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా నిరంజన్ రెడ్డికి పేరు ఉంది. 2018లో తొలిసారి అసెంబ్లీలోకి అడుగు పెట్టిన ఆయన వనపర్తికి మెడికల్, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ లతోపాటు పలు విద్యాసంస్థలను తీసుకువచ్చానని చెప్తున్నారు. 30 ఏండ్లుగా వివాదాస్పదంగా మారిన వనపర్తి రోడ్ల విస్తరణ పనులను రూ.100 కోట్ల నిధులతో పూర్తి చేయించానని అంటున్నారు. ప్రభుత్వ పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్ అత్యధికంగా మంజూరు చేయించానని, గ్రామాల్లో బీఆర్ఎస్?కు ఎన్ని గ్రూపులున్నా తనను చూసి ఓటు వేయాలని కోరుతున్నారు. ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య ఉన్న గ్రూప్ తగాదాలను ఏమాత్రం పట్టించుకోలేదన్న పేరుంది. ఒకరిద్దరి మాటే నడవడంతో మంత్రి తమను నిర్లక్ష్యం చేస్తున్నారని లీడర్లు అసంతృప్తితో ఉన్నారు. దీంతో కొందరు పార్టీకి దూరమయ్యారు. మంత్రితోపాటు ఆయన భార్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య బిడ్డ వాసంతి అసంతృప్తులను బుజ్జగించే పనిలో పడ్డారు. మంత్రి వందల ఎకరాలు కొని ఫాం హౌస్ నిర్మించారని, భూకబ్జాలు చేశారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. బీఆర్ఎస్ ను వీడి అనూహ్యంగా కాంగ్రెస్ లో చేరిన క్లాస్ వన్ కాంట్రాక్టర్, పెద్దమందడి ఎంపీపీ మేఘా రెడ్డి నెల రోజుల్లోనే కాంగ్రెస్ టికెట్ సాధించారు. మంత్రి నిరంజన్?రెడ్డిపై వాడి వేడి విమర్శలు చేస్తూ గట్టి పోటీ ఇస్తున్నారు. అన్ని పనుల్లోనూ మంత్రి నిరంజన్?రెడ్డి కమిషన్లు దండుకొని అవినీతికి పాల్పడ్డాడని, అక్రమ ఆస్తులు కూడబెట్టారని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ.. తనను గెలిపిస్తే పెద్ద జీతగాడిలా పనిచేస్తానని చెబుతున్నారు. బీఆర్ఎస్ అసంతృప్తులను, మంత్రి నిరంజన్ రెడ్డి వ్యతిరేకులను సమీకరిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేశారు. నియోజకవర్గంలో మొదటి నుంచి కాంగ్రెస్ కు మంచి పట్టు ఉంది. ఇంతకుముందు ఇక్కడి నుంచి పోటీ చేసిన చిన్నారెడ్డి గెలిచి మంత్రిగా కూడా పని చేశారు. టీడీపీ, టీఆర్ఎస్ గాలిలోనూ ఆయన విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో టికెట్ దక్కించు కున్న మేఘారెడ్డికి చిన్నారెడ్డి సంపూర్ణ మద్దతు ఇస్తే విజయం నల్లేరుపై నడకే అని చెప్తున్నారు. చిన్నారెడ్డి వర్గం కలిసి పని చేస్తుందా లేదని అన్న అనుమానాలున్నాయి. బీజేపీ తరఫున వనపర్తికి చెందిన ఎన్ఆర్ఐ అనుజ్ఞ రెడ్డి గట్టి పోటీ ఇస్తున్నారు. ఈయన గత రెండు, మూడేండ్లుగా ఎన్నికల్లో పోటీ చేయడం కోసం గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. దీంతో యువత ఫాలోయింగ్ బాగా పెరిగింది. ఎప్పటికప్పుడు పార్టీకి నియోజకవర్గంలో పట్టున్న ప్రాంతాల్లో పర్యటిస్తూ క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇది అనుజ్ఞరెడ్డికి కలిసి వచ్చే అంశం. మోదీ ఛరిష్మా, బీజేపీకి క్రెడిట్ తో పాటు పలు స్థానిక సమస్యలపై ప్రచారం చేస్తూ తనను గెలిపించాలని కోరుతున్నారు. వనపర్తిలో మాదిగ సామాజిక వర్గాల ఓట్లు 46 వేల వరకు ఉన్నాయని, వర్గీకరణకు మోదీ మద్దతుతో అవన్నీ తనకే వస్తాయనే ధీమాతో ఉన్నారు. 2018లో బీజేపీ తరఫున పోటీ చేసిన కొత్త అమరేందర్ రెడ్డికి కేవలం 3,168 ఓట్లు రాగా ఈసారి పరిస్థితి తారుమారు చేస్తానని, గెలిచి చూపిస్తానని అనుజ్ఞరెడ్డి చెప్తున్నారు. ఆయనకు రాజకీయంగా అనుభవం లేకపోవడం మైనస్‌గా మారనుంది. బీజేపీలో సీనియర్లు సపోర్ట్ చేస్తారా లేదా అన్నది కూడా సందేహమే.

# బీజేపీ, టీడీపీలను కలిపే యత్నంలో పవన్

- వారంతా కలిస్తే మళ్లీ జగన్‌దే అధికారం
- బిజెపి దూరంగా ఉంటే బాబుకు మద్దతు ఇస్తాం
- బర్రెలక్క పోటీతో బిఆర్ఎస్‌లో గుబులు
- సిపిఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు

నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-నవంబర్24:

టిడిపి,బిజెపిలను కలిపేందుకు పవన్ కళ్యాణ్ మధ్యవర్తిత్వం నెరపుతు న్నారని సీపీఐ నేత నారాయణ అన్నారు. ఎపిలో ఈ కూటమి పోటీ చేస్తే మళ్లీ జగన్ అధికారంలోకి వస్తారని అన్నారు. బిజెపిని దగ్గరు తీయకుంటే తాము టిడిపికి మద్దతు ఇస్తామని అన్నారు. సీపీఎం, సీపీఐ లిస్ట్‌కు కాంట్రవర్సీ లేదని సీపీఐ నేత నారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇండియా కూటమిలో తాము భాగస్వాములమన్నారు. ప్రియాంకగాంధీ సభలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఇవాళ జాతీయ నాయకులు టి.రాజా ఖమ్మం వస్తున్నారన్నారు. కాంగ్రెస్ వాళ్ళు చాలా ముదుర్లని.. ఐదు సీట్లు అడిగితే తమకు ఒక్క సీటే కేటాయించారని తెలిపారు. వివేక్ గద్దలా తమకు కేటాయించాల్సిన సీటు ఎత్తుకుపోయారని విమర్శించారు. రాజాసింగ్ కరుడుగట్టిన హిందుత్వవాదన్నారు. బీజేపీని, మోదీని తూలనాడిన కేసీఆర్ ఇప్పుడు ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారని ప్రశ్నించారు. తాము మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి ఎన్నికలకు వెళ్ళామని చెప్పారు. ఉత్తరప్రదేశ్ వరకు బీజేపీ బలంగా ఉందని.. ఇప్పుడు జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతుందని తెలిపారు. దేశం పేరు కూడా మార్చేందుకు బీజేపీ యత్నిస్తోందని.. ఇండియాను భారత్ అనే పేరుగా మార్చాలని చూస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ చట్ట విరుద్ధమని.. దానిని అందరూ ఖండించారని.. కానీ సీఎం కేసీఆర్ తమకు సంబంధం లేదని ఎద్దేవా చేశారని విమర్శించారు. బీజేపీ అనుకూలంగా ఉన్నవారు ఎంత క్రూరుడైనా బయట ఉంటాడా?.. బీజేపీని వ్యతిరేకించే వాళ్ళు మంచివాడు అయిన జైలుకు వెళ్లాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నీళ్ళు లేని బాయిలో దూకిచావచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని విస్మరించారన్నారు. బర్రెలక్క బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతోందని.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమెను చూసి భయపడుతోందన్నారు. తండ్రికి మూడు నామాలు పెట్టిన వారు ఎవరైనా ఉన్నారు అంటే అది అజయ్‌నే అని అన్నారు.

# అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కే ప్రజల పట్టం



- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్-కామారెడ్డి,నవంబర్24)

తొమ్మిదిన్నరేళ్లుగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు బిఆర్ఎస్ మరోమారు విజయానికి నాంది కానున్నాయని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ దూసుకు పోతోందని, కాంగ్రెస్, బిజెపిలవి తాటాకు చప్పుళ్లేనని అన్నారు. తెలంగాణలో మరోమారు కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని అన్నారు. అభివృద్ధిని చూసి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని ఓటర్లను ఆయన కోరారు. కాంగ్రెస్ హయాంలో స్కాములు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశామన్నారు. గత పాలనలో కాంగ్రెస్ రైతుల కళ్లలో కన్నీళ్లు తెప్పించిందని అన్నారు. వారంటీ లేని పార్టీ గ్యారెంటీలను ఎవరూ నమ్మ రన్నారు. గతంలో ఇల్లును, కుటుంబాన్ని వదిలేసి వలస వెళ్లిన వారి గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. నేడు సాగునీరు రావడంతో వలసలు వెళ్లిన వారందరూ వచ్చి తమ పనులు చేసుకుంటున్నారని చెప్పారు. రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. సంపూర్ణ అభివృద్ధి కోసం మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను పోచారం కోరారు. అన్ని మండలాలతో పాటు పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దామన్నారు. ఇంత అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కు ఓటు వేయకుంటే జరిగిన అభివృద్ధిని విస్మరించినట్లేనని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్, తాగు, సాగునీరు కల్పించలేక పోయారని విమర్శించారు. 2014 కంటే ముందు కాంగ్రెస్ పాలన ఎలా ఉండేదో గుర్తు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక రాష్ట్రం లో సాగునీరు రావడంతో జోరుగా వ్యవసాయం సాగుతోందన్నారు.

## కాచిగూడ రైల్వే స్టేషన్‌కు
# ప్లాటినం ర్యాంక్ అవార్డ్-2023

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్24)

నగరంలో చారిత్రాత్మకమైన కాచిగూడ రైల్వే స్టేషన్‌కు ప్లాటినం ర్యాంక్ అవార్డ్-2023 లభించింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కాన్ఫరెన్స్ ప్రతి సంవత్సరం ఈ అవార్డును ప్రకటిస్తుంది. కాచిగూడ రైల్వే స్టేషన్‌లో పర్యావరణం, ప్లాస్టిక్ నిషేధం, పరిశుభ్రత, డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పచ్చదనం వంటి వాటిపై ఐజీబీసీ ఈ అవార్డును ప్రకటించింది. ఇదే సంస్థ 2018లో గోల్డ్ ర్యాంక్ అవార్డు ఇచ్చింది. ఈ అవార్డ్ రావడంపై డీఆర్ఎం లోకేష్ వైష్ణోయ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఈ అవార్డ్ సాధించిన రైల్వే




స్టేషన్లలో కాచిగూడ రెండవది కావడం గమనార్హం. ఈ అవార్డ్‌ను చెన్నైలో జరిగే కార్యక్రమంలో ఐజీబీసీ నుంచి రైల్వే అధికారులు అందుకోనున్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు
# మరోసారి గెలిపించండి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్

(నేటి ఫోకస్ న్యూస్-వరంగల్,నవంబర్24)



అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు మరోసారి తనను ఆశీర్వదించాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి, రాయపర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఆయనకు డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర అభివవృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఇచ్చిన హామీలతో పాటు చెప్పనివి కూడా చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఆ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. మంత్రి వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బర్రెలక్కకు బంపర్ ఆఫర్లు

(నేటి ఫోకస్ న్యూస్-మహబూబ్‌నగర్,నవంబర్24)



తెలుగు రాష్ట్రాల్లో సెన్సేషన్ సృష్టిస్తున్న కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీష సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. తనను విత్‌డ్రా చేసుకోవాలంటూ పెద్ద పార్టీల వాళ్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. పోటీ నుంచి తప్పుకుంటే ఇంటి స్థలం ఇల్లు కట్టిస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఇలా చాలా మంది తనపై ఒత్తిడి తెస్తున్నారని వాపో యి ంది. నామినేషన్ వేసేదాకా తనను ఎవరు పట్టించుకోలేదని.. ఇప్పుడు మాత్రం తనకు వస్తున్న ఆదరణను చూసి ప్రలోభాలకు గురిచేస్తున్నా రంటూ ఆవేదన వ్యక్తం చేసింది. అన్యాయంగా మా భూమిని కొందరు ఆక్రమించుకున్నారని.. ఎన్నికలయ్యాక వారి పేర్లు బయటపెడతానని హెచ్చరించారు. ఎమ్మెల్యే దగ్గర ఉండేవాళ్లకే దళిత బంధు ఇస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ తాను ఓడిపోయాక దళిత బంధు ఇస్తారేమో చూడాలన్నారు. "నాకు ఇంత మద్దతు వస్తుం దని పెద్ద పార్టీలు ఊహించలేదు. మా తమ్ముడిపై దాడి చేసింది అధికార పార్టీ వాళ్లే. ఇంత జరిగినా పోలీసులు మాత్రం మాకు ఎలాంటి భద్రత కల్పించట్లేదు. పెద్ద కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశాం. అయినా భద్రత కల్పించట్లేదు. సోషల్ మీడియాలో చిన్న వీడియో పెట్టినందుకే నాపై కేసు పెట్టారు. కొల్లాపూర్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. మొదటి నుంచి తనది ప్రశ్నించే గొంతుక. అందుకే కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాను. తెలంగాణే కాకుండా అన్ని రాష్ట్రాల నుంచి మద్దతు ఇస్తున్నారు. స్వచ్ఛందంగా వచ్చి నా కోసం ప్రచారం చేస్తున్నారు. ఇంత సపోర్టు దొరకడం చాలా సంతోషంగా ఉంది." అని బర్రెలక్క ఆనందం వ్యక్తం చేసింది.

## వేములవాడలో కాంగ్రెస్ అభ్యర్థి
# ఆదికి సానుకూలత

- నాలుగు సార్లు ఓడడంతో ప్రజల్లో సానుభూతి
- అధికార బిఆర్ఎస్‌కు మైనస్‌గా మారుతున్న హామీలు

(నేటి ఫోకస్ న్యూస్-వేములవాడ,నవంబర్24)

వేములవాడ నియోజకవర్గంలో కారు జోరు తగ్గిందన్న భావన కలుగుతోంది. గతంలో చెన్నమనేని రమేశ్‌ను గెలిపించినా పెద్దగా ఫలితం రాలేదని ప్రజలు కూడా విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ చెయ్యి రోజు రోజుకు ప్రచారంలో దూసుకుపోవడంతో జోరందుకుంటుందన్న వాదన బలపడుతోంది. కారు జోరు తగ్గడానికి కారణం అభ్యర్థి మార్పేనా మరింకేమైనా ఉందా. అన్నది కూడా చర్చించుకుంటున్నారు. మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో దృష్టి పెట్టి అనేక హామిలు గుర్పిస్తున్న కారులో జోష్ కానరావడం లేదు. మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ కూడా నియోజకవర్గంలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. బిజెపిలో టిక్కెట్ దక్కక పోవడంతో కోపంతో రగిలిపోయిన కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా అధికార బిఆర్ఎస్‌లో చేరారు. అయితే ఆమె చేరిక కూడా పెద్దగా ప్రభావం ఏం చూపించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో ఎవరి నోటి నుండి అయినా అయ్యో ఆది అని వినిపిస్తుంది.చేయికి ఈసారి కలిసి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. చెన్నమనేని వికాస్ రావు బిజెపి నుండి టికెట్ తెచ్చుకోవడంతో బిజెపి నియోజకవర్గంలో ప్రజల మద్దతు పెరిగింది. చెన్నమనేని బ్రాండ్ వర్కౌట్ అయితే కమలంకు కలిసి వస్తుందని అంటున్నారు. బీఎస్పీ నుండి డాక్టర్ గోలి మోహన్ టికెట్ తెచ్చుకోవడంతో గ్రామాల్లో బీఎస్పీ ఏమైనా ఓట్లు చీల్చే అవకాశం లేకపోలేదన్న భావనా ఉంది. ఇకపోతే కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ నాలుగుసార్లు వేములవాడ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. నాలుగుసార్లూ ఓడిపోయారు. ఇప్పుడు ఐదోసారి అదే నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగారు! ప్రచారానికి సొంత గ్రామం రుద్రంగిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులు ఒక్కసారి శీనన్న ముఖం చూడండి. నాలుగుసార్లు ఓడినా మన వెంటే ఉన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా అండగా నిలిచారు. అధికారంలో లేకున్నా మన బతుకుల్లో వెలుగులు చూస్తూ ఆయన జీవితాన్ని మరిచిపోయారు. ఈసారైనా చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుందాం. ఇక్కడున్న తల్లులు, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు పాదాభివం దనం చేస్తున్నాం. అందరినీ అర్థిస్తున్నాం. చేతులెత్తి మొక్కుతున్నాం అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దీంతో, రోడ్ షోకు హాజరైన మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. వారిని చూసిన అభ్యర్థి ఆది శ్రీనివాస్ కూడా భావోద్వేగానికి గురయ్యారు. తప్పకుండా ఆదికి ఓటేస్తామని అనడం కొసమెరుపు.

# డీప్‌ఫేక్‌పై అప్రమత్తంగా ఉండాలి: కెటిఆర్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్24)

డీప్‌ఫేక్‌పై బీఆర్ఎస్ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్‌ను మంత్రి కేటీఆర్ అప్రమత్తం చేశారు. పోలింగ్ సమీపిస్తుండటంతో డీప్‌ఫేక్‌లు చాలా రావొచ్చని హెచ్చరించారు. ఓటమి అంచున ఉన్న స్కాంగ్రెస్ డీప్‌ఫేక్‌తో దుష్ప్రచారం చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ సైనికులు అప్రమత్తతో ఉండి ఓటర్లను చైతన్యపరచాలని ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సూచించారు.

# బైక్‌ను ఢీకొట్టిన స్కూలు బస్సు

- కూతురు మృతి.. తండ్రికి గాయాలు

(నేటి ఫోకస్ న్యూస్-ములుగు,నవంబర్24)

బైక్‌ను స్కూలు బస్సు ఢీకొట్టడంతో కూతరు మృతి చెందగా, తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. బైక్‌ను స్కూలు బస్సు ఢీ కొట్టడంతో కూతరు మృతి చెందదగా తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామంలో ఓటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ఖాతా రమేష్ ఏడాది వయసు గల తన కూతరును బైక్‌పై తీసుకొని వెళ్తుండగా వారి బైక్‌ను స్కూలు బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పాప అక్కడికక్కడే మృతి చెందగా రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి ఫ్యాక్టరీపై దాడులు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్24)

వికారాబాద్: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వికారాబాద్ జిల్లా తాండూరులో ఐటీ దాడులు కలకలం సృష్టించాయి. యలాల మండలం జుక్కేపల్లి సమీపంలోని ఆర్‌బీఎల్ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహిస్తున్నారు. అది కాంగ్రెస్ట్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డికి చెందినది కావడం విశేషం. ఫ్యాక్టరీతోపాటు ఆయన నివాసంలోనూ తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ నివాసంతోపాటు కార్యాలయాల్లోనూ ఐటీ, ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. వివేక్‌కు చెందిన కంపెనీ అకౌంట్‌లోని డబ్బు పెద్దమొత్తంలో ఓ సెక్యూరిటీ ఏజెన్సీ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అవడం, ఈడీ సూచనమేరకు బ్యాంకు అధికారులు ఆ మొత్తాన్ని సీజ్ చేశారు. అంతకుముందు హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో రూ.50 లక్షలు పట్టుబడ్డాయి.

# బిఆర్ఎస్ మ్యూజియంలో ఉండాల్సిన రోజులు దగ్గరపడ్డాయి : జయరాం రమేష్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్24)



గత కొన్ని నెలల క్రితం తెలంగాణలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సాగిందని.. భారత్ జోడో యాత్ర తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అర్థమైందని అఖిలభారత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయరాం రమేష్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీ టీమ్ బీజేపీ, సీ టీమ్ ఎంఐఎం అని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు పార్లమెంట్‌లో ఒక టీఆర్ఎస్ ఎంపీ లేరని.. రాజ్యసభలోనూ లేరని తెలిపారు. అలాంటి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని తెలంగాణ ద్రోహి అంటున్నాడు కేసీఆర్ అని మండిపడ్డారు. కేటీఆర్ మాట్లాడుతూ బ్రాండ్ తెలంగాణ తయారు చేశానంటున్నారని.. హైదరాబాదులో అనేక రకాల పరిశ్రమలను ఐటీ రంగాన్ని తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఏర్పడడానికి రెండో కారణం ఉద్యోగాలు అని అన్నారు. కానీ తెలంగాణలో పబ్లిక్ కమిషన్ ద్వారా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు పరీక్షలకే పరిమితమైందన్నారు. తెలంగాణలో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందని.. కానీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కొడుకు, ముఖ్యమంత్రి కుమార్తె , ముఖ్యమంత్రి మేనల్లుడు పదవులు అన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కేసీఆర్ కుటుంబానికి న్యాయం జరిగిందని.. కానీ పేదలకు, దళితులకు ఏం జరగలేదని వ్యాఖ్యలు చేశారు. 30 తర్వాత బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంకు బై బై చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారు, ఆ కారు అంబాసిడర్ కారు, అది మ్యూజియంలో ఉండాల్సిన రోజు వచ్చిందంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీలకు, 30 తర్వాత ఎక్స్పైరీ డేట్ అయిపోతుంది అంటూ జయరాం రమేష్ వ్యాఖ్యలు చేశారు.

# కథాకథనంలో లోపం..


## రొటీన్‌గా సాగిన 'ఆదికేశవ్' ప్రయాణం

ఉప్పున సినిమాతో హిట్ అందుకున్న వైష్ణవ్ తేజ్ తర్వాత సినిమాలన్నీ పెద్దగా హిట్ అందుకోలేదు. తాజా గా ఇప్పుడు ఆదికేశవ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. బాలు (వైష్ణవ్ తేజ్) అల్లరి చిల్లరిగా తిరిగే ఒక మంచి యువకుడు, అతనికి చిన్నపిల్లల మీద అత్యాచారాలు ఎవరైనా చేసినా, ఆడపిల్లలని ఎవరైనా ఇబ్బంది పెట్టినా ఊరుకునే మనస్తత్వం కాదు. అతని తల్లిదండ్రులు (రాధిక శరత్ కుమార్, జయప్రకాశ్) అతన్ని వుద్యోగం చెయ్యమని బతిమాలుతూ వుంటారు, వాళ్ళ కోరిక కాద నలేక ఒక కాస్మొటిక్స్ కంపెనీ కి అప్లై చేస్తాడు. ఆ కం పెనీ సీఈవో చిత్ర (శ్రీ లీల) బాలుని ఇంటర్వ్యూకి చేసి అతను బెస్ట్ అని సెలెక్ట్ చేస్తుంది. తరువాత బాలు వ్యక్తి త్వం చిత్రకు నచ్చి, ఇద్దరూ ప్రేమలో పడతారు. చిత్ర పుట్టినరోజు నాడు, ఆమె తండ్రి అదే కంపెనీ లోనే పనిచేస్తున్న ఇంకొక యువకుడికి చిత్రని ఇచ్చి పెళ్లి చేయాలని ప్రకటన చేసేస్తాడు. అదే వేడుకలో బాలుకు వార్నింగ్ ఇవ్వడానికి కొంతమంది రౌడీలను కూడా పిలి పిస్తాడు. అదే సమయంలో రాయలసీమకు చెందిన ఎమ్మెల్యే మహా కాళేశ్వర్ రెడ్డి (సుమన్) అన్నయ్య (తని కెళ్ళ భరణి) వచ్చి బాలుని అత్యవసరంగా రాయలసీమ తీసుకొని వెళతాడు. ఇదిలా ఉండగా బ్రహ్మపురంలో చెంగారెడ్డి (జోజు జార్జి) అనే అతను అక్రమంగా మైనిం గ్ చేయిస్తూ పిల్లలచేత పనులు చేయిస్తూ ఉంటాడు. అతన్ని అడ్డుకునేవాళ్ళందరినీ చంపేస్తూ ఉంటాడు. హైదరాబాదులో కాస్మొటిక్ కంపెనీలో పనిచేసే బాలుకి రాయలసీమకి ఏంటి సంబంధం? బాలు పేరు రుద్రా కాళేశ్వర్ రెడ్డి గా ఎందుకు మారింది? చెంగారెడ్డి, బాలు ఎలా కలుసుకున్నారు, అసలు బాలు నేపథ్యం ఏంటి? ఇవన్నీ తెలియాలంటే 'ఆదికేశవ' సినిమా చూడాల్సిందే. దర్శకుడు శ్రీకాంత్ రెడ్డి తన మొదటి సినిమా వ్యాపా రాత్మకమైన విలువలతో కూడిన కథని ఎంచుకున్నాడు. ఈ సినిమా ప్రచార చిత్రాలు చూస్తేనే అది అర్థం అవుతుంది. అతను ప్రచార చిత్రంలో చెప్పినట్టుగానే ఈ సినిమా కథ మొదటి నుండీ కేవలం కథానాయకుడిని ఒక మాస్ అవతార్ లో చూపించడానికి అన్నట్టుగా సాగుతుంది. అంబులెన్స్ కి దారివ్వకుండా ఒక రౌడీ రోడ్డు మధ్యలో పుట్టినరోజు కేక్ కట్ చెయ్యాలను కోవటం, కథానాయకుడు అతన్ని కొట్టి అంబులెన్స్ కి దారి చూపించటంతో అతని మాస్ మొదలవుతుంది. బాగానే వుంది కానీ, దర్శకుడు కథ మీద కొంచెం దృష్టి పెట్టి ఉంటే బాగుండేది. ఎందుకంటే సినిమా సన్నివే శాలు ఏమి జరగబోతాయి అనేవి చాలా సులువుగా ప్రేక్ష కులకి అర్థం అయిపోతూ ఉంటాయి. కథానాయకుడు సినిమా కథానాయకురాలి వెనకాల 'మేడం మేడం' అంటూ తిరగటం మనం ఎక్కడో విన్నట్టుంది కదా. అలాగే మొదటి సగం అంతా వినోదాత్మకమైన సన్నివేశాలతో సాగదీసాడు దర్శకుడు. ఇక రెండో సగం అంతా రాయలసీమకి షిఫ్ట్ అవుతుంది. ఇక్కడ కూడా దర్శకుడు కథ మీద కాకుండా కొన్ని సన్నివేశాలు సాగదీసేసాడు. భావోద్వేగాలు అంతగా పండలేదు. అదే పోరాట సన్నివేశాలు, అదే రొటీన్ కథ అయిపోవడంతో ఈ సినిమాలో కొత్తదనం లేదు. పోరాట సన్నివేశాలు మరీ ఎక్కువయిపోయాయి, సినిమాలో భావోద్వేగాలు బాగా మిస్ అయ్యాయి. జీవీ ప్రకాష్ కుమార్ పాటలు జనరంజకంగా వున్నాయి, ముందు వరుసల్లో కూర్చున్న వాళ్ళకి బాగా ఎక్కుతాయి. నేపథ్య సంగీతం మరీ లౌడ్ గా వుంది అనిపించింది. ఇక నటీనటుల విషయానికి వస్తే వైష్ణవ్ తేజ్ ఒక కమర్షియల్ సినిమాలో కథానా యకుడు ఎలా ఉండాలో ఆలా చేసి చూపించాడు. మొదటి సగంలో సినిమా కథానాయకురాలి చుట్టూ తిరు గుతూ సరదాగా సాగె పాత్ర, రెండో సగం అంతా యా క్షన్. పరవాలేదు బాగానే చేసాడు అనిపించింది. ఇక శ్రీలీల చాలా అందంగా, క్యూట్ గా, చలాకీగా వుంది. 'ఆదికేశవ' ఒక రొటీన్ కథతో కేవలం వ్యాపారాత్మక విలువలతో తీసిన సినిమా.



# అర్జున్‌రెడ్డి తరహాలోనే యానిమల్..

యానిమల్' చిత్రంపై హీరోయిన్ రష్మిక సంచలన వ్యాఖ్యలు చేశారు. అర్జున్ రెడ్డి తరహాలోనే ఈ చిత్రం కూడా భారీ విజయాన్ని అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 'యానిమల్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'సందీప్‌రెడ్డి వంగా ఎక్కడా రాజీ పడకుండా 'అర్జున్ రెడ్డి' చిత్రాన్ని తెర కెక్కించారు. ఆ సినిమాకు యువత నుంచి ఎంతో ఆదరణ దక్కింది. అలాగే విమర్శలు వచ్చాయి. అయితే సినిమా మాత్రం పెద్ద హిట్ అయింది. అర్జున్ రెడ్డి' లో వయలెన్స్ ఎక్కువ ఉంటుందని కొందరు అంటారు. కానీ, నాకు అలా ఏమీ అనిపించలేదు, అది కూడా సహజంగానే అనిపిస్తుంది. ఆ సినిమా ఎంత వినోదాన్ని అందించిందో.. 'యానిమల్' కూడా అదే స్థాయిలో అలరిస్తుంది. ఇందులో నటించడం నాకు మంచి అనుభూతినిచ్చింది' అని అన్నారు. తాజాగా ఇదే విషయంపై హీరో రణ్‌బీర్ కపూర్ కూడా మాట్లాడారు. 'యానిమల్ చిత్రం ఎంతో పవర్‌ఫుల్ అని తెలిపారు. ఇందులో తన పాత్రపై అర్జున్ రెడ్డి ప్రభావం కొంత ఉంటుందన్నారు. సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, రష్మిక ప్రధాన పాత్రలు పోషించారు. పలుమార్లు విడుదల వాయిదా పడిన ఈచిత్రం డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేయగా అది ప్రేక్షకుల్ని విపరీతంగా అలరించింది. టాలీవుడ్ హీరో ప్రభాస్ లాంటి మిరోలు సైతం సోషల్ మీడియాలో ఈ ట్రైలర్ గురించి రాసుకొచ్చారు. తండ్రీకొడుకుల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా బాబీ దేవోల్ నటించారు.




# నేను ఎవ్వరితోనూ పోటీ పడను: కత్రినా

## నటనపైనే దృష్టి పెడతా..






తాజాగా 'టైగర్ -3' చిత్రంతో ఆకట్టుకున్నారు కత్రినా కైఫ్. నటన, గ్లామర్‌తోపాటు ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు కూడా ఆదరగొట్టారు. నటిగా ఆమె ప్రయాణం మొదలుపెట్టి 20 ఏళ్లు పూర్తయింది. ఈ విషయంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. 'రెండు దశాబ్దాల సినీ జీవితంలో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నా. నేనేప్పుడూ ఎవరితోనూ పోటీ పెట్టుకోలేదు. నాతోనే పోటీపడుతూ వచ్చా. ప్రతి సినిమాలో నా నటనను కంపేర్ చేసుకుంటా. ఎప్పుడూ పని కోసం ఆరాటపడుతుంటాను. రిలాక్స్ అవ్వడం నాకు నచ్చదు. కొత్తగా ఏదన్నా చేయాలనే తపన ఎక్కువ. దానికోసం నాకు నేనే ప్రోత్సహించుకుంటా. నా కెరీర్ తొలి రోజుల్ని గుర్తుతెచ్చుకుంటే ఎంతో సాధించానని అనిపిస్తుంటుంది. ఆ విషయంలో ఎంతో గర్వంగా ఉంటుంది. నటిగా వేలాదిమంది అభిమానం పొందడంతో ఎంతో అదృష్ట వంతురాలిననే భావన కలుగుతుందని పేర్కొన్నారు. అమితాబ్ బచ్చన్ 'బూమ్' సినిమాతో నటిగా కెరీర్ ప్రారంభించిన కత్రినా.. 'మల్లీశ్వరి'తో తెలుగు ప్రేక్షకులను పలకరించారు. బాలకృష్ణతో అల్లరి పిడుగు చిత్రంలో నటించారు ప్రస్తుతం హిందీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన కత్రినా చిత్రం 'టైగర్3' మంచి కలెక్షన్లను సొంతం చేసుకుంటుంది. మనీష్ శర్మ దర్శకత్వం వహించారు.